

BALAJI
సి.యస్.ఆర్
శాంతకుమారి
బుచ్చన్నశాస్త్రి
DIRECTION
P. Pulliah B.A

# తారాగణము

| | | |
|---|---|---|
| నాయుడు బావ | : | వి. వి. గమణరావు |
| గొల్ల | : | ఓ. గోపాలరెడ్డి |
| గంగయ్య | : | గంగయ్య |
| యాత్రికుడు | : | నెల్లిమెర్ల సూర్యనారాయణ |
| ఆకాశరాజు | : | కొచ్చెర్లకోట రంగారావు |
| హరిజన | : | వి. విశ్వనాథం |
| రెడ్డి | : | టి. వి. ఆదినారాయణ, బి.ఏ. |
| పద్మావతి | : | శాంతకుమారి |
| లక్ష్మి | : | రాజేశ్వరి |
| వకుళ | : | రాజు |
| మాలతి | : | సంజీవకుమారి |
| పార్వతి | : | నాగమ్మ |
| సరస్వతి | : | రాధ |
| గద్దెసాని | : | నాగమణి |
| ధారిణి | : | నాగరత్నం |
| గౌరి | : | మోహన |
| కాంతం | : | సూర్యకాంతం |
| మాధవి | : | సరోజిని |
| సీత | : | సీత |
| మంజరి | : | కృష్ణవేణి |

## ఇంకా

హనుమాజీ, సత్యం, చల్లపల్లి, నోరి, శేఖరం, శిఖామణి, శేషారత్నం, రాజమ్మ, పాపిరెడ్డి.

ఫేమస్ ఫిలిమ్సు వారి

# తిరుపతి వెంకటేశ్వర మహాత్మ్యం

డైరెక్టరు :
పి. పుల్లయ్య, బి.ఏ.

కవి :
కవికోకిల రామిరెడ్డి

మ్యూజిక్ :
ఆకుల నరసింహారావు
బి. కుమారస్వామి

పాటలు :
బుచ్చన్నశాస్త్రి
విశ్వనాథం

ఫొటోగ్రఫీ :
మ్యాచు వె

రికార్డింగ్ :
శ్రీ ఖండే

## తారాగణము

| | | |
|---|---|---|
| విష్ణు / శ్రీనివాసుడు | : | సి. యస్. ఆర్. ఆంజనేయులు |
| నారదుడు | : | బండారు వేంకటేశ్వర్లు |
| బాబాజీ | : | మద్దూరి బుచ్చన్నశాస్త్రి |
| హఠయోగి | : | తాండ్ర సుబ్రహ్మణ్యశాస్త్రి |
| బ్రహ్మ | : | జి. సూర్యనారాయణ |
| శంకరుడు | : | ఓగిరాల రామచంద్రరావు |
| భృగువు | : | పండిట్ రావు |
| వరాహస్వామి | : | బి. సీతారామయ్య |

[మిగత 4-వ పేజీలో[

# కథాసంగ్రహము

'ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.'

స్థితికారుడగు శ్రీమన్నారాయణుని దివ్య అవతారమే ప్రపంచ పాప పరిహారమునకు పరమావధియని ప్రాచీన ప్రమాణము. సత్క్రియాచరణమే సర్వేశ్వర సాన్నిధ్యమునకు సోపానమని సనాతన వాదము. సంచిత ప్రారబ్ధములే మానవ ప్రవృత్తి నివృత్తులకు మార్గదర్శకములని వేదాంతుల భావన. అహింసా సత్యసిద్ధాంతములే ఆత్మ సాక్షాత్కారమునకు సాధన భూతములని మహాత్ముల మంత్రోపదేశము. ఆస్తిక నాస్తిక విచారణ సహేతుకమైనను నిర్హేతుకమైనను భక్తియోగమే భగవత్సందర్శనమునకు ప్రాతిపదికయను సూత్రము ప్రపంచమునకు నిర్వివాదాంశము.

ఆ భగవంతుడెవరు ? రూపమేమి ? దర్శనమార్గమెట్లు ?

* * *

సృష్టిక్రమము బాధ్యతాయుతముగ నుండినగాని భూలోకమున శాంతి చేకూరదని నారదుడు బ్రహ్మకు నివేదించెను. కర్మబద్ధమగు తన సృష్టికి స్థితికలుగజేయ శ్రీమన్నారాయణుని అవతారసమయము ఆసన్నమైనదని బ్రహ్మ సూచించెను. అట మర్త్యలోకమున జరుగుచున్న మహాయజ్ఞమున ఫలభోక్త యెవ్వరను మీమాంస వచ్చెను. సాత్త్విక సంపన్నుని ప్రత్యక్షముగా తెలిసికొని స్వాహాచెప్పుడని నారదుడు చెప్పెను. ఈ విచారణకై గర్వితుడగు భృగుమహర్షి నియోగింపబడెను. భృగువు సత్యలోకమునకు బోవ బ్రహ్మ తనను ఆహ్వానించలేదను కోపమున బ్రహ్మకు భూలోకమున పూజాలయము లేకుండ శపించెను. కైలాసమున పార్వతీ పరమేశ్వర తాండ

వము కూడ ఆతని కోపాగ్నిని ప్రజ్వలింపజేసినది. ఆ నాటి ఆ శాపమే నేడు శివప్రసాదము మనకు అగ్రాహ్య మొనరించినది. వైకుంఠమందలి లక్ష్మీ నారాయణుల 'ప్రేమసుధారస' గానమును భృగుపాదతాడనము భంగ పరచెను. నిర్నిమిత్తమైన తన అపచారమును మన్నింపుడని మహావిష్ణువు భృగుపాదసేవ జేసెను. ఆ సేవయే భృగుపాదముననున్న కన్ను చితుక బడుటకును, భృగు గర్వశాంతికిని కారణభూతమయ్యెను.

కాని లక్ష్మీదేవికి ఈ సంఘటన విషాదకారణమయ్యెను. తనకు సదన మైన మహావిష్ణు వక్షస్థలమును మానవుడు తన్నుటయా అని ఆమె ఖేదపడెను. పరమాత్మ ఎంత బుజ్జగించినను లక్ష్మీదేవి సమాధానపడక భూలోకమునకు విచ్చేసి కొల్హాపురమున తపస్సుచేయ మొదలిడెను. 'లక్ష్మీ! లక్ష్మీ!!' యనుచు రమాధవుడు భార్యాన్వేషణార్థము వైకుంఠమునుండి బయలుదేరెను. చతుర్దశభువనముల హాహారవము చెలరేగెను.

* * *

జగత్ సృష్టియే మాయ. పరాత్పరలీలయే మాయ. కలియుగమంతయు మాయ. మానవ జీవిత మెట్లు మాయయో మహావిష్ణువైనను మానవ రూపమున మహీతలమునకు విచ్చేసిన శ్రీనివాసుని స్థితికూడ మాయయే యయ్యెను. ఆ నిరాకారునకు నిద్రాహార వర్జితమైన వల్మీక నివాసమే శరణ్యమాయెను. బ్రహ్మ మహేశ్వరు లావుదూడలై అదృశ్యరూపములతో శ్రీనివాసునకు క్షీరమునిచ్చు సన్నివేశము సమకూర్చి లక్ష్మి తపోనిమగ్న యయ్యెను. పాపము! వెర్రిగొల్లనికీ వృత్తాంతము తెలియదు కాబోలు, ఆవును మందలించుటలో శ్రీనివాసుని గాయపరచెను. దుస్సహచింతాకులుడైన ఆ చిరుత ప్రాయుని వకుళాదేవి వరాహాశ్రమమున జేర్చి ముద్దుమురిపెములతో పెంచుకొనుచు ముచ్చటపడుచుండెను.

అటు పుష్పకోద్యానమున మన్మథపూజ. ఆకాశరాజకుమారికయగు పద్మావతి తన చెలికత్తెలతో వనవిహారము చేయుచుండెను. ప్రణయగీతముల ప్రతిధ్వానములతో ప్రకృతియంతయు ఉద్యానమున ఉట్టిగట్టుకొని ప్రేలాడు



చున్నట్లుండెను. పద్మావతీ మధురగానము కోయిలకూతకు పరాకు చెప్పుచుండెను. ఈ దృశ్యము వేటకైవచ్చిన శ్రీనివాసుని కంటపడెను. పద్మావతీ శ్రీనివాసుల ప్రథమసమావేశమే వారి ప్రణయగాథకు మంగళా రంభమయ్యెను. పద్మావతియొక్క ఆంతరంగిక చెలియగు మాలతి సమయజ్ఞత ఆ ప్రేమజీవులకు పరస్పర హృదయములను వెల్లడిచేసుకొను అవకాశము కలుగజేసెను.

'నా హృదయాధిదేవతా' అని దరిజేర్చుకొనెను శ్రీనివాసుడు.
'తల్లిదండ్రుల చాటుకన్యను' అని చెప్పలేక చెప్పెను పద్మావతి.

* * *

ప్రేమపిపాసువుల విరహావస్థ. ఆశ్రమమున శ్రీనివాసునకు ఆకలిలేదు. అటు చిత్రశాలలో పద్మావతికి నిద్రలేదు. వివాహప్రయత్నము చేసెదనని వకుళాదేవి కుమారుని సమాధానపరచినది. పద్మావతి కోరికయే సిద్ధించునని అటు మాలతి ఓదార్చినది. ఆకాశరాజువద్దకు పోవుచున్న వకుళాదేవికి మార్గ మధ్యమున నారదుడు చెప్పునంతవరకు పూర్వజన్మమున తాను యశోద ననియు శ్రీనివాసుడు శ్రీ కృష్ణుడనియు తెలియదు. వైవాహికప్రయ త్నము వనితకు అసాధ్యమనియెంచి శ్రీనివాసుడు యెరుకలసానిగా మారి ఆకాశరాజభార్యయగు ధారిణీదేవికి సోదెచెప్పి పద్మావతీ పరిగ్రహణము సాధ్యమొనరించుకొనెను. పెండ్లిపనులతో—పద్మావతీ అలంకారములతో చెలికత్తెల చతురభాషణములతో పద్మావతీపరిణయము వైభవముగా జరుపబడెను.

వివాహసమయమున అగ్రతాంబూలము పుచ్చుకొన్న నారదుడు తపోవనముననున్న లక్ష్మీదేవికీ వార్త యెరింగించి ఆమెను శ్రీనివాససమక్షమునకు ప్రయాణముచేయించెను. పద్మావతీ శ్రీనివాసుల ప్రణయఘట్టమునకు చరాచరజగత్తు అంతయు జోహారులర్పించెను. లక్ష్మీ నారదు లదేసమయమున కేతెంచిరి. ఆ సమావేశమును కోరి సమకూర్చిన నారదునకు సంతోషముగా నుండెనేమో గాని పద్మావతినిజూచి లక్ష్మియు, లక్ష్మీదేవినిజూచి పద్మావతియు కన్నీరునించిరి. ఈ సమయమున శ్రీనివాసుడు శిలారూపము జెంది అగోచరుడయ్యెను.

నాథా! నాకేమిగతి—లక్ష్మి.

నాథా! నాకేమిగతి!! పద్మావతి.

కాని అది శిలాహృదయము—కాదు కాదు—శిలారూపము. బ్రహ్మ మహేశ్వరులు ప్రత్యక్షమై శ్రీనివాసుడు శిలారూపమున కలియుగాంతము వరకు భూలోకమందుండి మానవపాపపరిహారము చేయునని శాంతివాచకము చెప్పిరి. ఆ శిలారూపమే నేడు తిరుపతిలో వేంకటేశ్వరుడు. పద్మావతి 'అలుమేలుమంగ' నామమున మంగాపురమందు శిలారూపము. లక్ష్మి కొల్హాపురమున శిలారూపము.

'మాయామోహిత। జగతీమిథ్యా। మమతనువీడగదే। మనసా'

ఇది అశరీరవాణిగీతము. అంతర్వాణిప్రబోధము.

* * *

హేతువాదము ప్రబలిన ఈ దినములలో ఇది కట్టుకథవలె కన్పించునుగాని హత్తిరాం బావాజీమాత్రము పరమభాగవతుడై శ్రీ వేంకటేశ్వరుని సకాయముగా దర్శించుచుండెను. స్థలపురాణము అగ్రాహ్యమైనను క్షేత్రమహాత్మ్యము ప్రజల భక్తివిశ్వాసముల చూరగొనుచుండెను. క్షేత్రాధిపతియగు హఠయోగి హత్తిరాముని పలువిధముల బాధింపజొచ్చెను. తుదకు దైవదర్శనముకూడ హఠయోగి ఆజ్ఞలకు బద్ధమయ్యెను. హఠయోగియు, స్థానికపాలనకర్తయగు యాదవరాయలును, హత్తిరాముని అపూర్వమహిమ గాంచి క్షేత్రాధిపత్యమును ఆ బావాజీకి సమర్పించిరి.

* * *

నేడు ఏవీధి జూచినను జోగిపాత్రలే—ఏవాడ గాంచినను తిరుపతి ప్రయాణములే—ఏసీమ గాంచినను గోవిందనామ స్మరణములే. ఇవి స్మరణీయములేగాని దృశ్యములు కావు గదా హరిజనులకు. ఆత్మవిశ్వాసముతో-భక్తిభావనతో ఏకో నారాయణుడగు యేడుకొండలస్వామిని ఆరాధించిన హరిజనులకు మాత్రము శ్రీ వేంకటేశ్వరుడు దర్శనమివ్వడా ?

'అంతర్విష్ణు ర్బహిర్విష్ణు ర్విష్ణు స్సర్వమయం జగత్'

---

# పాటలు — పద్యములు

## నారదుడు - పాట

దేవా నీదులీలా తెలియన్ తరమా॥ దేవా॥
భువనాతీత భువనమనోహర॥ దేవా॥
ఆవంతయు భువిశాంతియె లేదే
సరగున బ్రోవ సమయము దేవా॥ దేవా॥
మదమత్సరముల మసెదరుగాదే
ఎటుమని వెదవో నీవేగతి శౌరీ॥ దేవా॥

## లక్ష్మి - పాట

ప్రేమసుధారసపానమె గాదా భావమురంజిలగా॥ ప్రేమ॥
కాంతలమదిలో కామితమేదీ కాంతునిదయగాక
సకలచరాచరాళికీయిదే, సహజపుసంపదగా
ప్రేమాస్పదుడౌ పతిగలుగా॥ కాంతల॥

## విష్ణు - పద్యం

పౌనరుతువందనంబు ఋషి
పుంగవ నేడు భవత్సమాగమం
బున పరిపూతమయ్యె పురి ;
పూజ్యుల కప్రియహేతువైతినో

యని అనుతాపమొందెద మ
దంగముదాకి. భవత్పదంబు నొ
చ్చెనొ యని నామనంబుకడు
చింతిలు నన్ను క్షమింపవేడెదన్॥

విష్ణు - పద్యం

కాటుకనీటిసోన తెలి
గన్నులజార శిరస్తభూషవై
మాటికి బొక్కుచున్ కనలి
మానిని మోమటువంచి యేలహ్రా
త్పాటనలీలవందురెదు
పల్కుమ హేతువు; నేనెరింగి యే
పాటి యకార్యమున్ సలుప
పై పయి మాటలుగావు కోమలీ॥

విష్ణు - పద్యం

చిన్నిపాపడు తన్నిన చివురుటడుగు
తల్లిదండ్రులుముద్దిడి తనియుచుండ్రు
అఖిలలోకసంత్రాణుడనైన నాకు
భక్తులవ్యాజకారుణ్యపాత్రు లతివ



లక్ష్మి - పద్యం

ఎన్నిజన్మంబులకునైన యింకమీకు
ప్రాణసతినౌట కేను తప బొనర్తు
అన్న! బడబానలా! రమ్ము నన్ను ధరకు
ఒక్కత్రుటిలోన గొనిపొమ్ము నిక్కనముగ॥

విష్ణు - లక్ష్మి - పాట

కావరే వాసతిని కనికరముజూపరే॥ కావ॥
నావిధీపతినిబాసి మసలగాజేసెనే॥ కావ॥
సకలభూతములార సురప్రముఖులార
సాయపడరేవేగ సమయమిదేసదా॥ కావ॥

శ్రీనివాసుడు - పద్యం

పాలకుండవంటి మేలు సంసారంబు
కాలదన్నిపోతె కమలనిలయ
ఆడువారి చలము నరికట్టతరమా నె
ధాతకైన వాని తాతకైన॥

లక్ష్మి - పద్యం

పతికృత మహాపరాధవిపన్నచిత్త
మేమొ బయలేగు ప్రియ సమాకృష్టమగుచు
ప్రణయపాశంబు లెట్టివో బలిమిపట్టి
లాగినను త్రెవ్విపోవక సాగుచుండు॥

## గొల్లలు - పాట

ఎంతటివాడో యెన్నకిట్టున్నడు॥ ఎంతటి॥
ఆ రాఘణునిసంపేసు మాకేమాముగమనై।
యాలాలో యాలాలో॥
ఎన్నముద్ద తినితిని యెదిగినాడె
ఏనువు ఊదేడే ఆవులకాశాడే
యాలాలో యాలాలో॥
అటుయిటునూసీ సీరలెత్తికెళ్ళి
సెట్లెక్కి సకిలించాడే
యాలాలో యాలాలో॥
పూతకీ ముక్కూ సెవులుగోసీ
వారదికట్టేడే వాలినిగొట్టేడే
యాలాలో యాలాలో॥
పదకొండేలా గొల్లబామల కొంపలుదూరేడే
ఆటలుఆడాడే పాటలుపాడేడే
యాలాలో యాలాలో॥

## శ్రీనివాసుడు - పద్యం

ఒంటివాడను జగమెల్లనునికిపట్టు
తల్లిదండ్రులు లేరు బంధములు లేవు
తొల్లిసిరియుండె దుర్జనదోషమున, ద
రిద్రనారాయణుడ నన్ను ప్రేమగనుమ॥



## వరాహస్వామి - పద్యం

బలవంతుల కెడమిచ్చిన
నిలచినకడ గోపురాలు నిర్మింతురహో
బలి మూడడుగులొసగి యా
వల సర్వము గోలుపోడె వామనుచేతన్ ॥

## వకుళ - పాట

ఆధారమీవేగా ఆర్తావనా॥ ఆధార॥
నన్ బ్రోవరాదా నీదానగాదా॥ ఆధార॥
సతతంబు నీసేవాసలిపెదగా
సదయాత్మనీచరణమే
నాగతీజగతీ॥ ఆధార॥

## పద్మావతి - చెలికత్తెలు - పాట

శుభచరితా శుభదాతా॥ శుభ॥
ప్రియమార మాదు వందనముల గొను॥ శుభ॥
మదనామము దయగనుమా సదయహృదయుడవై గనుమా॥
ఆహా యీ వనసోయగమే
అతిసుందరమాయె
శుకపికరవములవె చెలగె
సుందగమగు యీ వసంతశోభ
సంతసమగుగాదె॥
సుమమిదియే—సొగసాయె
శశిముఖికే—తగునుగా
మోహనమా యీ సుమచయమేగన
ముదమాయెగా—ప్రకృతిగాంచగా
వినోదమైయులరె॥

## మాలతి - పద్యం

నీదు మోహనతను రామణీయకంబు
గాంచి మాధవు డనురక్తి నెంచివిరియు
పూలజల్లుల గురిపించె మురిపె మెసగ
ఎంత ప్రేమించియున్నాడో యింతిమిన్న॥

## పద్మావతి - పాట

ముదమాయె కోకిలాకూయ॥ ముద
వీనులార విన పలుకవ దేల
యేలా యిటులకూయరాదా॥ ముద॥
కోమలమా నీ మధురగానమే
వినినకొలదీ కెడు వేడుకయా
కూ అనవేల కోకిలా పిలచితి వేలకోకిలా
యేలా యీలీల మారుపలుక వేలకోకిలా
తనివితీర వినతగనా సలలితమా నీగానము గాదె కోకిలా
ఆహా ప్రమోదమాయె నీదుగానమే!
గాదె కోకిలా॥

## శ్రీనివాసుడు - పద్యం

నిన్నుగాంచినదాది యో అన్నుమిన్న
మనసునీయందె లీనమై మరవురాదు
అజుడు నిజముగ శిల్పియే యగుట నీదు
రూపసౌందర్య మొకటి నిరూఢిసేయు॥



## శ్రీనివాసుడు - పద్యం

తిగిరి తలవంచుకొనియెదు
తరళరసాలోకనామృతంబును నాపై
చిరుజల్లు కురియుచుండిన
తర మేహృత్తాపమడప తామరసాక్షీ॥

## శ్రీనివాసుడు - పాట

ఏదరిగానక యేకాకినిగా
అకటావారిధి ద్రాసెగా॥ ఏదరి॥
జ్యోతియే లేదే దారినిజూప
అంధకారమై తోచెగా॥ ఏదరి॥
ప్రేమపిపాసియా నేనీజగతీ
ఏక్రియ నాసతి గాంతునో॥ ఏదరి॥

## పద్మావతి - పాట

కృపజూపవా దేవా కరుణామయా కృష్ణా॥ కృప॥
చలమేల నాపై జాలిలేదా॥ కృప॥
ఎటుదోచదే నా వెతబాపవేలా
భరియింపజాల బ్రోవరా గోపాల॥ కృప॥

## మాలతి - పాట

నీదుకోర్కె దీరునే చెలీ
నిజమిది నమ్మగదే॥ నీదు॥
వేదనమాని మోదంబుగనుమా
నాథునిగూడెదవే చెలీ॥ నీదు॥
సుమశరములచే నలయింపమేలా
కాంతిని గూర్పగదే యిదే॥ నీదు॥

## నారదుడు - పాట

హరినారాయణశౌరీ శ్రీహరి॥ హరి॥
లీలామానుష ఖేలవినోద॥ హరి॥

## వకుళ - పాట

నిను గనజాలితిని గాదే॥ నిను॥
మురళీలోలా మోహనబాలా॥ నిను॥
నిగమాతీత నిఖిలమునీవై
ననుదరియింపగ నేతెంచితివా॥ నిను॥

## పెండ్లిపనులు - పాట

సతికితగినవరుడు కుదిరెనే॥ సతికి॥
సొగసగువాడే॥ సతికి॥
ఘనుడగుపతి కలుగుట మనకలికి భాగ్యమే
కోరివరియించె తనమదిలో కోర్కెదీరగా
మంచిసమయమిదే బహుమతులొసగెదరే
పరిణయసమయము త్వరపడరే
చెలిశృంగారమిక గనరె
మంగళస్నానములను చేయింప
వెడలవలయు వేగపేమనపుటకు
వెడలవలయు వేగ॥

## పద్మావతి - పాట

శావవేమాతా సుజాతా
సాధుమానసశోభితా॥ శావ॥
జయతుజై జగదేకమాతా
దివ్యచరితా గౌరిమాతా
ప్రణతులివె దీవింపు మమ్మా॥ శావ॥



## చెలులు - పాట

మంగళంబిదె మాధవామురారీ॥ మంగ॥
సుందరాంగనిన్ను సన్నుతింతుమయ్యా
సారసాక్షిగూడి శ్రీనివాసరార॥ మంగ॥

## చెలులు - పాట

ఎన్నో నోములునోచికన్నాము నిన్ను
అత్తవారింటికి పోయిరావమ్మా
మగనిమాటలకెపుడు మారాడకమ్మ
తలలోనాలుకగా మెలగుమమ్మ
సిరిసంపదలతో శ్రీనాధుగూడి
సుఖముగానుండుమా చిన్నిమాయమ్మ॥

## డైలాగ్

### పద్మావతి

ప్రేమమయమెగా యీ జగతీ ఆప్రేమసాటిగలదా నాధా
తరువులపెనగొనులతాళిగనగా
అమితమోదముగూర్చగా॥

### శ్రీనివాసుడు

ప్రళయమారుతముపైబడుచో
లతతరులగతులు ఏమగునో॥

### పద్మావతి

భానుకిరణసమ్మోదముచే
పద్మాళి వికసించుగా॥

శ్రీనివాసుడు

రవిచనయేమగు ఆ రమణీయము
వ్యర్థమగును గా దే సఖీ॥

పద్మావతి

ప్రియపతియగు ఆ సాగరుచేర
ప్రేమచేగదా వాహినీతటీ వేగ మెగనగా॥

శ్రీనివాసుడు

మాయాప్రేమ మాయాజగతీ
ఇది నిజమా స్థిరమా కనుగొనగా॥

పద్మావతి

కాలము ప్రేమమిళితమైనిలువ
కావలసినదేదీ జగతీ॥

శ్రీనివాసుడు

కాలమొకేగతి గడువదుగా
ఏవేళకు యెట్టులౌనో యేమొ॥

పద్మావతి

ఏలాయితరము యీవేగదా నా॥

శ్రీనివాసుడు

బేలా యేలా యీ॥

పద్మావతి - శ్రీనివాసుడు

ప్రేమప్రవాహము ఏదరిజేర్చునో
ఏదియూ తెలియదుగా॥ ఆహా॥



పద్మావతి - పద్యం

ఎంత కోటినోమునోచి యీ యిలనుజన్మ
మెత్తితినో నాదు తలవ్రాత యిట్టులయ్యె
అకట! పెండ్లిపారాణి ఆరకయమున్నె
పతివియోగము ప్రాప్తించుపాపమేమొ॥

ఆకాశవాణి - గీతము

మాయామోహిత జగతీమిథ్యా
మమతనువీడగదే మనసా॥ మాయా॥
హేయంబే యీ కాయముస్థిరమా
హరినే సతతము స్మరియింపగదే॥ మాయా॥
ఎల్లెడతానై కలియుగపాపుల
నెల్లరబ్రోవ నెనరునుబూని
శిలారూపుడౌ శ్రీనివాసుని
చరణసేవయే సలుపుము జీవా॥ మాయా॥

బావాజీ - పాట

వేదవేద్యా వెంకటేశా
సాధుజన పోషా॥ వేద॥
దారిలేక తపియింపగనే
దరి జేర్చితివా దేవదేవ
కరివరదా నీ సరియెవ్వడురా
చరితార్థుడనైతిగా॥ వేద॥

## బావాజీ - పాట

ఇదియేసమయమురా బ్రోవ॥ ఇదియే॥
ఇందిరేశ వేంకటేశ మోదముగూర్చగ దేవేగ॥ ఇదియే॥
ఎరుగరుగా నీమహిమల దేవా
పరీక్షింప పాల్పడిరే
పరమాత్మా ప్రభో రావా॥ ఇదియే॥

## బావాజీ - పాట

ప్రభో వేగరారా ప్రేమస్వరూప॥ ప్రభో॥
నాభాగ్యరాశీ నాతండ్రిరారా॥ ప్రభో॥
వేశాయెనురా వేడుక నాడగ
జాలమికేలా చక్కనిసామి॥ ప్రభో॥

## బావాజీ - శ్లోకం

తామ్రోదర ద్యుతిపరాజిత పద్మరాగా
బాహ్యైర్మహోభి రభిభూత మహేంద్రనీలా
ఉద్యన్నఖాంశు రుచిద స్త శశాంక భాసౌ
శ్రీ వేంకటేశ చరణౌ శరణం ప్రపద్యే॥

## నాయుడు - పాట

గబగబరెయెల్దారెగౌరీ ఆ
యేడుకొండలసామి సెల్లినూశొద్దామె॥ గబ॥
పుత్తైపూసలైతె పరవాలేదుగాని
కాసెత్తువుంతేను కత్తిరించేత్తారె॥ గబ॥
పెళ్ళైనా కానీకు పానంమీదికొత్తె



మొత్తుకొంటూ నేను మొక్కుకొన్నానోలె॥ గబ॥
మెల్లోవిజాగరత మొల్లావిజాగరత
కాసింతసందిత్తె కొంపముంచేత్తారె॥ గబ॥
నీకొంగు నాకొంగు యేకంగా ముడియేసి
సరిగంగతానాలు సేసీకత్తామోలె॥ గబ॥

## యాత్రికుడు - పాట

దీనజనపోషణా ఓ దేవా॥ దీన॥
దారియేదీ నీదరిజేర॥ దీన॥
దిక్కులేని యీ దీనదశను నే
మ్రొక్కబడిని నే నేక్రియనోపగుదు॥ దీన॥
హా రేమురారే గిరిధరశౌరీ
ఈరీతినన్ బ్రోవ నేతెంచినావా॥

## తత్వం

దేవా!
మమతవిడరా వెతబాయుమురా
హరిపదములె గతిగదరా—(జీర)
హరిపదములెగతి గదరా.
కులభేదంబులు కలిమాయరా
సర్వమూ శ్రీ హరిస్వరూపమురా
పరమాత్ముని నిజరూపముగనరా
కనుగొన నీ లో కానుపించురా॥ హరి॥

B. N. K. PRESS, MADRAS.